## జిల్లా వార్తలు

# కలువాయిలో సింగిల్ నంబర్

పోలీసులు కళ్లుగప్పి కలువాయిలో సింగిల్ నెంబర్ లాటరీ జోరుగా సాగుతుంది. కలువాయి బస్టాండులోని పాత పోలీస్‌స్టేషన్ ఎదురుగా వున్న ఒక వాచ్‌షాపు వద్ద ఇద్దరు స్థానికులు సింగిల్ నెంబర్ లాటరీని నిర్వహిస్తున్నారు. నెల్లూరు వీఆర్‌సి సెంటర్ నుంచి వచ్చే సమాచారం ఆధారంగా వీరు లాటరీ కార్యక్రమాలు చేపడుతున్నారు. ప్రతిరోజు ఉదయాన్నే ఓ కుర్రాడు బజారు, బస్టాండులలో తిరుగుతూ అడిగిన వారికి నెంబర్ల స్లిప్‌లను ఇస్తూ వారి వద్ద నుంచి డబ్బు దండుకొని పోతాడు. తిరిగి సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో వచ్చి నెంబర్ అనౌన్స్ చేస్తూ ఆ నెంబర్ తగిలిన వాళ్లకి పదికి ఎనభై రూపాయల చొప్పున చెల్లిస్తున్నాడు. బజారువీధిలోని టైలర్లు, బస్టాండులోని తోపుడుబండ్లు, టీకొట్ల

### నెల్లూరే బేస్

వ్యాపారస్తులు ఎక్కువగా ఈ ఉచ్చులో దిగి తమ సంసారాలను గుల్ల చేసుకొంటున్నారు. రోజంతా కష్టపడి సంపాదించిన సొమ్మంతా ఈ సింగిల్ నెంబర్లాటకు అర్పించి ఇంటిల్లపాదినీ పస్తులకు గురి చేస్తున్నారు. మూడు నెలల నుంచి చాపకింద నీరులా విస్తరించి ఎందరో పేదల, దినసరి కూలీల కష్టాన్ని గద్దలా తన్నుకు పోతూ వారి జీవితాలతో చెలగాటమాడుతున్న సింగిల్ నెంబర్ లాటరీని అరికట్టాల్సిన బాధ్యత కలువాయి పోలీసులపై వుంది.

### లంచాల మంచంపై బుచ్చి ఎంఇఓ

బుచ్చిరెడ్డిపాళెం మండల విద్యాధికారి రామచంద్రరావు అవినీతి పీకుడు ఎక్కువైంది. ఈ అధికారి దగ్గర చిన్న సంతకమైనా, చిన్న పనైనా తగిన మూల్యం చెల్లించాల్సిందే. లేకుంటే పనులు కావు. అలాగే ప్రభుత్వం నుంచి పాఠశాలలకు వచ్చే నిధులను అతి చాకచక్యంగా మింగేయడంలో అందెవేసిన చేయి. ఇటీవల కాలంలో మండలంలోని పాఠశాలలకు వివిధ

తొరవ 8వ పేజీలో



నెల్లూరు మహబూబ్‌ఖాన్ పార్కులో నిర్మించిన నీళ్ల ట్యాంకు పరిశీలనలో ఎమ్మెల్యే వివేకానందరెడ్డి, కమీషనర్ ఉమాపతి, పులిమి శైలజ, మౌజ తదితరులు.

# అడంగల్‌లో అవినీతి పొంగలి

రుణాలు మంజూరుకు అవసరమైన 10-1 అడంగల్ సర్టిఫికేట్ ఇవ్వడానికి గ్రామంలో రైతుల వద్ద నుంచి దండకాల రూపంలో లక్ష రూపాయలు సంపాదించిన వైనం మండలంలో చర్చనీయాంశమయ్యింది. విడవలూరు మండలం దంపూరు గ్రామ రైతులు వ్యవసాయ పనులు నిమిత్తం రుణాల కోసం వావిళ్ల పినాకినీ గ్రామీణ బ్యాంకును ఆశ్రయించారు. సాధారణంగా పాస్‌బుక్ లుంటే ఇక ఎలాంటి సర్టిఫికేట్ అవసరం లేకుండా రుణాలు ఇవ్వాల్సిన బ్యాంకు అధికార్లు, పాస్‌బుక్‌లను విశ్వసించకుండా 10-1 అడంగల్ సర్టిఫికేట్ తెస్తేనే రుణం ఇస్తానని పట్టుపట్టడంతో గ్రామంలోని రైతులంతా 10-1 కోసం గ్రామ కార్యదర్శిని ఆశ్రయించారు. ఇదే అదనుగా భావించి గ్రామ కార్యదర్శి, సహాయ కార్యదర్శులు రైతుల అవసరాన్ని ఆసరా చేసుకుని భారీగా దండకాలకు పూనుకున్నారు. ఒక వైపు రుణాలను, నీటి తీరువాలను చెల్లింపులను రీ షెడ్యూల్ చేసి వున్న గ్రామ కార్యదర్శి మాత్రం ఇంటి పన్ను కట్టలేదు. నీటి తీరువా చెల్లించలేదు. బ్యాంకులలో బకాయిలున్నాయి. అవి పూర్తి చేయండి. లేదా డబ్బులు ఇస్తే 10-1 సర్టిఫికేట్

తొరవ 12వ పేజీలో

# సెల్‌వన్‌తో విల, విల

బిఎస్ఎన్ఎల్ అధికార్లు బాధ్యతా రాహిత్యానికి సెల్‌వన్ వినియోగదార్లు విలవిల్లాడుతున్నారు. సామర్థ్యానికి మించి అధికంగా సెల్ కనెక్షన్లు ఇవ్వడం, నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో జిల్లాలో సెల్‌వన్ కనెక్షన్ తీసుకున్న వినియోగదారులు గత 40 రోజుల నుంచి సకాలంలో ఫోన్ చేసుకునే అవకాశం లేక ఫోన్ చేసినా అవతలి వారు ఏమి చెబుతున్నది వినపడక అనేక ఇబ్బందులు పడుతున్నారు. మాట్లాడుతూ వుంటే మధ్యలో ఫోన్ కట్ అయిపోతుంది. తరచూ రాంగ్ నంబర్లకు కాల్స్ వెళుతున్నాయి. సిగ్నల్ వున్నా నెట్‌వర్క్ బిజీ అని, స్విచ్‌డ్ ఆఫ్, కవరేజ్ ఏరియాలో లేదని వినిపించడం సర్వసాధారణమయ్యింది. సంభాషణ మధ్యలో కట్ కావడం లేదా సరిగా వినిపించక ఒకటికి రెండు

### పట్టించుకొనే వారు లేరు

సార్లు చేయడంతో బిల్లులు తడిసి మోపెడవుతున్నాయి. అవసరానికి ఉపయోగపడటం లేదని సెల్‌వన్ వినియోగదార్లు లబోదిబోమంటున్నారు. ఈ విషయాలపై వున్నతాధికార్లకు ఫిర్యాదు చేస్తే పైఅధికార్లకు తెలియజేస్తాం అంటూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారే తప్ప పరిస్థితులలో మార్పు రావడం లేదు. సెల్‌వన్ ఫోన్ల విభాగానికి ప్రత్యేక జిఎం వున్నా ఆయన ఫోన్ నెంబరు ఇవ్వమంటే ఇవ్వకుండా స్థానిక అధికారులకు ఫిర్యాదు చేయమని సలహా యిస్తున్నారు. ఇటీవల కాలంలో సామర్థ్యానికి మించి సెల్‌వన్ కనెక్షన్లు ఇవ్వడం వల్లే ఇలా జరుగుతుందని ఆ శాఖలోని వుద్యోగులే చెబుతున్నారు. నెట్‌వర్క్ సరిగా లేకపోవడంతో ఇతర నెట్‌వర్క్‌ల వైపు మళ్లుతున్నా ఉన్నతాధికార్లు చూస్తూ బాధ్యతా రహితంగా వ్యవహరిస్తున్నారని వినియోగదార్లు విమర్శిస్తున్నారు. భవిష్యత్తులో బిఎస్ఎన్ఎల్ నష్టపోకుండా తగిన జాగ్రత్తలు తీసుకుని వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాల్సిన అవసరం ఎంతైనా వుంది.



## అవినీతి పొంగలి

5వ పేజీ తరువాయి

ఇస్తాను. లేకుంటే ఇవ్వనని మొండి కేశాడు. మరోవైపు వ్యవసాయ పనులు ముమ్మరమై రైతులకు డబ్బులు అవసర మవడంతో కార్యదర్శి అడిగినంత సమ ర్పించుకొని 10-1 అడంగల్ పొందారు. గతంలో 300 మంది రైతుల వద్ద, ఒక్కొక్కరి నుంచి 300 నుంచి 500 రూపాయల వరకు స్థాయిని బట్టి వసూలు చేశాడు గ్రామకార్యదర్శి. కొందరు రైతులు లంచాలపై మండలాధికార్లకు ఫిర్యాదు చేస్తామంటే చెప్పుకోండి. ఈ లంచంలో అందరికీ భాగాలున్నాయన్నాడు. నేనొక్క డినే కాదు అందరికీ ఇవ్వాలి అందు వల్లనే ఎక్కువ తీసుకుంటున్నానన్నాడు. లంచావతారునిపై వున్నతాధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరు తున్నారు.

### ఉపాధ్యాయుల ఇష్టారాజ్యం

పర్యవేక్షణ కొరవడడంతో ఉపాధ్యా యులు విధులు ఎగ్గొట్టి స్వంత వ్యాపారా లలో మునిగి పోవడంతో విద్యాశాఖ భ్రష్టు పట్టిపోతుంది. కావలి మండలంలో ఇన్‌చార్జిలతోనే గత రెండేళ్లుగా విద్యా శాఖను కొనసాగించడం వల్ల వ్యవస్థపై పర్యవేక్షణ కొరవడింది. ప్రస్తుతం కలిగిరి ఎంఇఓ వెంకయ్య కావలి మండలానికి ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తున్నారు. దీనితో ఎప్పుడు వస్తారో ఎప్పుడు వెళతాడో తెలియని పరిస్థితి ఏర్పడడంతో ఉపాధ్యా యులకు గైర్హాజరుకు రాజమార్గం ఏర్ప డింది. కావలి మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు అందరు కావలిలోనే నివాసముంటున్నారు. 90శాతం మంది చిట్స్, ఎల్ఐసి వంటి మనీ సర్క్యులేషన్ స్కీములు, తండల వ్యాపారాలు నిర్వహిస్తుండడంతో నిత్యం బిజీగా వుంటున్నారు. పాఠశాలకు ఆలస్యంగా వెళ్లడం, ముందే ఇంటికి వచ్చేయడంతో సర్దుబాటులో భాగంగా ఒకరు ఒకరోజు వెళ్లి మరొకరు మరొక రోజు వెళ్లడం వంటి పద్ధతులు అవలంభిస్తూ ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారు.

### పల్స్ పోలియోపై విచారణ

నవంబరు 21తేది నిర్వహించిన పల్స్‌పోలియో కార్యక్రమం సక్రమంగా జరగలేదని ఫిర్యాదులు అందడంతో వైద్య ఆరోగ్య శాఖ జాయింట్ డైరెక్టర్ విచారణ నిమిత్తం కావలి వచ్చి ఈ కార్యక్రమం జరిగిన తీరుపై స్థానికులను విచారిం చారు. పల్స్‌పోలియో కార్యక్రమానికి అవసరమైన వాహనాలను ఏర్పాటు చేయ కుండానే చేసినట్లు రికార్డులు చూపించ డాన్ని జెడి తప్పుబట్టారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుజాత పల్స్‌పోలియో కార్యక్రమం సజావుగా జరగలేదని పొర పాటు జరిగిందని, మన్నించమని తన పదవీవిరమణ సమయం దగ్గరలో వున్న దని తెలుపుకొన్నట్లు తెలిసింది. జెడి మీద ఒత్తిడులు తెచ్చినా రెండు రోజుల పాటు కావలిలోనే మకాం పెట్టి విచా రించి వెళ్లడం వొశం. దీనికంతటికీ డాక్టర్ల మధ్య విభేదాలే కారణమని ఆ శాఖ వర్గాల సమాచారం.


## శుభాభినందనలు





చంద్రబాబు నాయుడు గారి ఆశీస్సులతో,
సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి గారి రాజకీయ అడుగుజాడల్లో,
మా సన్నిహితులు **శ్రీ కిలారి వెంకటస్వామి నాయుడు**
నెల్లూరు నగర తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షులుగా
పదవీ బాధ్యతలు స్వీకరించిన శుభసందర్భంగా
మా హృదయ పూర్వక అభినందనలు



**ముప్పాళ్ళ సుందరరాజు**
కాంట్రాక్టర్
జడ్పీ కాలనీ, నెల్లూరు



## శ్రద్ధాంజలి

మానవతా విలువలకు మరో రూపం
నీతి నిజాయితీలకు ప్రతి రూపం
దయ, ధర్మాలకు అంకితం
సుబ్బరామన్న జీవితం



జననం 26.11.1947
మరణం 1.12.1995

కీ॥శే॥ శ్రీ మాగుంట సుబ్బరామరెడ్డి గారు
ఒంగోలు పార్లమెంటు మాజీ సభ్యులు

**కీ॥శే॥ శ్రీ మాగుంట సుబ్బరామరెడ్డి గారు**
(ఒంగోలు పార్లమెంటు మాజీ సభ్యులు)

తొమ్మిదవ వర్ధంతి సందర్భంగా
వారి పవిత్రాత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ...

**మాగుంట కుటుంబ సభ్యులు**
**మరియు అభిమానులు**

తేది 1-12-2004, బుధవారం ఉదయం 11గం॥ల నుండి నెల్లూరు, రంగనాయకులపేటలోని శ్రీ రాఘవ కళ్యాణ మండపం నందు అన్నదాన కార్యక్రమం జరుగును.